# చనిపోయావా లేక జీవించావా

# (2:1-7)

జీవితం అనేది జీవింప వచ్చేసరికి, ప్రజలు వేరైయుంటారు. వ్యక్తిని, వ్యక్తిని మనం పోల్చి చూచినప్పుడు ఒక వ్యక్తి మరో వ్యక్తికంటె మంచిని ఎక్కువ స్థాయిలో చేసినట్టు కన్పించవచ్చు. ఏదియెలాగున్నా, పరిశుద్ధ దేవునితో పోల్చినప్పుడు, జనులందరు మంచితనంతో తగ్గిపోతారు. పాపమానవాళిలోనుండి పరిశుద్ధ దేవుని వద్దకు సాహసించి దూకి వెళ్లగలవాడు ఎవడూ ఉండడు.

అడాల్ఫ్ హిట్లర్‌కు, లేక మతాచార పద్ధతికి నాయకుడైన చార్లెస్ మాన్‌సన్‌కు దేవుని రక్షించు శక్తి ఎంత అవసరమో, బహు స్వార్థ రహితంగా యిచ్చే, ప్రేమించే వ్యక్తికి కూడా అది అంతే అవసరం. పోలికను బట్టి, వారి జీవితాలు సమానంగా పాపభూయిష్ట మైనవి కావు, కాని వారు సమానంగా దేవునినుండి దూరం చేయబడ్డారు, సమానంగా పాపంలో చనిపోయారు.

ఆత్మ సంబంధంగా ఒక పాపి మరో పాపికంటె ఏ విధంగాను శ్రేష్ఠుడై ఉండలేడు. రక్షించు దేవుని శక్తికి వేరుగా, మనలో ఏ ఒక్కడు త్రాగుబోతుకంటెను, వ్యభిచారికంటెను, గూండాకంటెను దేవునికి దగ్గరైయుండలేడు. నీవు నీ పాపములలో చచ్చినప్పుడు, నీవు నీ పాపములలో చచ్చినవాడవై ఉన్నావు.

శుభవార్త ఏమంటే – దేవుని శక్తి క్రీస్తుకు ఏమి చేసిందో నీకును అదే చేయగలు గుతుంది. దేవుని శక్తి మృతులను బ్రతికించగలదు. ఎఫెసీ. 2:1-7, ఈ సత్యాన్ని స్థిరపరచుతుంది. దేవుడు క్రీస్తు ద్వారా పాపులను మరణంనుండి జీవంలోనికి తెచ్చుటలో తన మహా గొప్ప శక్తిని ప్రదర్శించుతున్నాడు.

## దేవుని శక్తికి వేరుగా పాపుల పరిస్థితిని దేవుడు వర్ణిస్తున్నాడు

ఎఫెసులోని క్రైస్తవులకు పౌలు యిలా తెలిపాడు,

> మీ అపరాధములచేతను పాపములచేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడ బ్రదికించెను. మీరు వాటిని చేయుచు, వాయుమండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైనవారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, యీ ప్రపంచ ధర్మముచొప్పున మునుపు నడుచుకొంటిరి. వారితో కలిసి మనమందరమును శరీరముయొక్కయు మనస్సుయొక్కయు కోరికలను

> నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమవారి వలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమైయుంటిమి (2:1-3).

క్రీస్తుకు ముందు ఒక వ్యక్తి యొక్క పరిస్థితి బహు అందవిహీనమైయున్నట్టు పౌలు చిత్రించాడు. పరిస్థితిని ఈ వచనాలు ఎంత భయంకరంగా చిత్రించాయంటే, దేవుని శక్తి మాత్రమే తప్ప మరేదియు దానిని జయింపలేనట్టు నిలిచియుంది. కనీసం అయిదు విషయాలు అందు స్థిరపరచబడ్డాయి:

1. **మనం చనిపోయాం** (1 వ.). ఆ ప్రతిపాదన మన పరిస్థితిని సంగ్రహం చేస్తుంది. మనం తీవ్రంగా గాయపడ్డామో, లేక భయంకరంగా జబ్బుపడ్డామో, చావ సిద్ధమైయున్నామో కాదు. దేవుని విషయంలో మనం చచ్చినవారమైయున్నాం. మన ఆత్మలలో జీవంలేదు. నశించిన వ్యక్తి ఎంతగా మృతుడైయున్నాడో గ్రహించకపోవడం బహు విషాదకరం. బాబ్ అనే నా స్నేహితుడు ముప్పై ఏండ్లు వచ్చేవరకు క్రైస్తవుడు కాలేదు. "ఆ కాలంలో ఏదైనా పోగొట్టుకున్నట్టు నేను తలంచలేదు. నా జీవితం వ్యర్థమైనట్టిదిగా నాకు కన్పించలేదు" అని అతడు నాకొకసారి చెప్పాడు. మనలో ఎక్కువ మంది బాబ్‌వలె ఉండవచ్చు. మనం సజీవులంగా ఉన్నాం, మనం కోరుకున్నట్టు జరిగిస్తున్నాం, జీవితం "వేగంగా పయనించే" మార్గంగుండా వెళ్లుతూ ఉన్నదని మనలో కొందరు ఆలోచించిన దినాలు, నెలలు, సంవత్సరాలు లేకుండాపోలేదు. ఆ కాలంలో మన జీవిత కేంద్రాల్లో మనమెంత సంపూర్ణంగా చచ్చియున్నామో మనకు ఏ మాత్రము తెలియక ఉంది.

2. **ఈ ప్రపంచ ధర్మము ననుసరించి నడిచాం** (2 వ.) "లోకము" లేక ప్రపంచము అనే పదం గ్రీకు క్రొత్త నిబంధనలో 186 సార్లు వస్తుంది, ప్రతిసారి అది వాస్తవంగా దుష్టత్వంతోనే జత చేయబడింది. "లోకము" అనేది దేవుని చిత్తంలో పూర్తిగా నిలువని సృష్టియై ఉంది. దేవుని తీక్షణంగా తీసికొన నిరాకరించే లోకపు దృష్టియై ఉంది. మత సంబంధం కాని లోకపు దృష్టి నేటికిని నిలిచియుంది. కోర్కెలను అప్పటికప్పుడే తీర్చుకోవాలనే భావాన్ని అది గొప్ప చేస్తుంది. ఈలాటి స్వభావం కలిగిన జనులకు జీవితంలో ప్రాముఖ్యమైనవి లైంగిక సంబంధం, భోజనం, పానం, సెలవు విహారాలు, దుస్తులు, ధనం, సుఖానుభవం, మొదలైనవి. భక్తి తత్వంలేని ఈ లోకపు దృష్టి ఆయా విధానాలుగా ప్రదర్శింపబడుతుంది. నవీన కళలలోను, T.V. ప్రదర్శనలలోను, మనుష్యులు గుంపులుగా మూగే సినిమాలలోను లోకం తనను తాను కనుపరచుకుంటుంది. ఇట్టిది నైతిక సూత్రాలను అనుకూలమైన రూపంలో చూస్తుంది. మంచి చెడ్డలనేవి మనిషి యొక్క యిష్టాయిష్టాలకు అనుకూలంగా ఆలోచింపబడేవిగా భావించబడతాయి.

3. **దుష్ట శక్తులు మనలను వశపరచుకున్నాయి.** మనం ఈ ప్రపంచ ధర్మం చొప్పున నడుచుకొనడం మాత్రమే కాదు, "వాయుమండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైనవారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని" అనుసరించువారమని కూడా 2వ వచనం చెప్పుతుంది. సాతాను "ఈ లోకాధికారియై" ఉన్నాడు (యోహాను 12:31), "దయ్యముల అధిపతియై" ఉన్నాడు (మత్తయి 9:34), "ఈ యుగ సంబంధమైన దేవతయైయున్నాడు" (2 కొరింథీ. 4:4). దేవునికి విరోధంగా తిరుగుబాటు చేయడానికి

ప్రతిరూపమైయున్నాడు. క్రీస్తుకు ముందు, తెలిసిగాని – తెలియకగాని సాతాను యొక్క దుష్ట ప్రభావం క్రింద అణిగియున్నాం. అపవాదితో కలిసి అదే కార్యాలను జరిగించాం. మన మనసులలోనికి నేరుగా స్వేచ్ఛా మార్గాన్ని వాడు ఏర్పాటు చేసికొన్నాడు.

4. **శరీర కోర్కెలను నెరవేర్చుకుంటూ జీవించాం** (3ఎ వ.). "శరీరము" *sarx* అనే గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది. పాపంతో కూడిన మానవత్వాన్ని అది సూచిస్తుంది. ఏ విధమైన పశ్చాత్తాపం లేకుండ, మనకు నచ్చినదాన్ని చేస్తూ, దేవునికి విరోధమైన స్వభావాన్ని మనం పెంపొందించుకున్నాం.

5. **మనం ఉగ్రతకు లోనైయున్నాం** (3బి వ.). "కడమవారివలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమైయుంటిమని" పౌలు అన్నాడు. దేవుని పరిశుద్ధత పాపముపై పరిశుద్ధమైన ఉగ్రతను కనుపరచగోరుతుంది. ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎవరివలన అది కనుపరచుకున్నా, దేవుడు పాపాన్ని అసహ్యించుకుంటాడు. "ఉగ్రత" అనేదానికి గ్రీకు పదం (*orge*) అంటే, "ఏ రూపంలోను, ఏ ఆకారంలోను దుష్టత్వమున్నా, దానికి వ్యతిరేకంగా పరిశుద్ధ దేవుని ప్రతిచర్య బలంగాను ఎడతెరపి లేకుండగను ఉండడం" అని అర్థం.

క్రీస్తులేని జీవిత స్థితిని పౌలు తేటగా వర్ణించాడు. మనం చనిపోయాం, లోక మార్గాలను అనుసరించి నడిచాం, దుష్ట శక్తులు మనలను వశపరచుకున్నాయి. శరీరేచ్ఛలను నెరవేర్చుకొనడంలో మనం కరిగిపోయాం, దేవుని యెదుట శిక్షకు పాత్రులమై ఉన్నాం.

"కొంచెం ఆగు. మర్యాదగా జీవితాన్ని జీవించినవారి సంగతి ఏమి? వారు నేరస్థులు కారు. వారు మంచి పొరుగువారు. జీవితాన్ని వారు పాడుచేసికోలేదు. ఈలాటి వర్ణన వారికి ఎలా వర్తిస్తుంది?" అని ఎవరైనా అడుగవచ్చు. దీన్ని జాన్ మెకార్థర్ వివరించిన విధానాన్ని నేను యిష్టపడతాను:

> దేవునికి దూరంగా ఉన్న మనుష్యులందరు పాపులంటే, ప్రతి వ్యక్తి సమానంగా చెడిపోయాడని, సమానంగా దుష్టుడని అర్థం కాదు. యుద్ధ భూమిలోని ఇరవై శవాలు వ్యత్యాసమైన స్థాయిల్లో కుళ్లిపోయాయి, కాని అవన్నీ సమానంగా చచ్చినవే. వేర్వేరు రూపాల్లోను, అనేక దశలలోను మరణం తనను తాను ప్రత్యక్షపరచుకుంటుంది, గాని మరణం అనేదానికి మాత్రం దశలు లేవు. ఎంతవరకు దుష్టులైయుండాలో మనుష్యులందరు అంతటి దుష్టులు కారుగాని దేవుని పరిపూర్ణమైన ప్రమాణపు కొలతకు తగ్గియుంటారు.[1]

ఈ సత్యాన్ని రెండు అభ్యాస సంబంధమైన ఉద్దేశాలతో ఆలోచించుదాం.

మొదటిగా, నశించిపోవడమంటే ఏమిటో అనే నీ గ్రహింపుకు రక్షణ యొక్క ఆవశ్యకతను ఎరుగడానికి నేరైన సంబంధం ఉంది. దేవుని శక్తికి దూరంగా ఉంటే నీకు నిరీక్షణయే ఉండదు. అయితే దేవుని యొక్క శక్తి క్రీస్తు సువార్తయందు మాత్రమే తనను తాను కనుపరచుకొంటూ ఉంటుంది. నీవు క్రీస్తు లేనివాడవైతే, నిన్ను గూర్చిన దేవుని సొంత వర్ణన 2:1–3లో కన్పిస్తుంది. జీవిస్తున్నట్టు నిన్ను గూర్చి నీవు అనుకోవచ్చుగాని, నీవు చచ్చినవాడవే. మీలో కొందరు యువకులైయుండి, జీవితంలో తరువాత భాగంవరకు

దేవుడు అవసరం లేనట్టు మీరు భావించవచ్చు. మీలో కొందరు మీ వృత్తిలో విరామం లేకయుండి దేవుని గూర్చి ఆలోచించే సమయం లేనట్టు భావించవచ్చు. జీవితంలో దీర్ఘకాలం బ్రతికి, మీలో కొందరు దేవునితో జీవించడం అలవాటు చేసుకోవచ్చు. బైబిలు చూడు. ఈ లేఖనంవైపు తేరి చూడు. ఇది అద్దం. దేవుడు లేకుండ నీవేమైయున్నావో అది చూపుతుంది. అప్పుడు ఎంతగా ఆయన నీకు అవసరమైయున్నాడో నీకు కన్పిస్తుంది.

రెండవది, ఆయన లేకుండా మనమేమైయున్నామో అనే గ్రహింపు దేవుని స్తుతించుట యొక్క తీవ్రతకు నేరుగా సంబంధం కలిగియుంది. ఆరాధన నీకు విసుగు కలిగించేదిగా ఉన్నట్టయితే, దేవుడు నీ కొరకు ఏమి చేశాడనే గ్రహింపు నీకు లేదనే చెప్పాలి. స్తుతి గీతం మధ్యలో మనం ఎన్నడూ ఆవిలించకూడదు లేక ఆరాధించడాన్ని, దేవుని ఘనపరచడాన్ని ఎన్నడు పోగొట్టుకోకూడదు. ప్రభువైన యేసుకొరకు మనం ఉత్సహించుతూ, ఉత్సాహం పుట్టించుతూ, పట్టుదలతో ఉండాలి. ఒకప్పుడు మనం ఏమైయున్నాం, దేవుడు మన జీవితాల్లో చేసిన వ్యత్యాసమేమి అనేవాటిని మనం గ్రహించియుంటే, "హల్లేలూయా, యెహోవాను స్తుతించండి" అని పాడడంలో యథార్థత లేకుండా పాడలేం. కొంత ఉత్తేజము, ఆనందము లేకుండా, "నేను విమోచింపబడ్డా" నని ఎలా పాడగలవు? దేవుడు లేని మన పరిస్థితి ఎంత చెడ్డదిగా ఉంది అని మనం ఎంత ఎక్కువగా గ్రహిస్తామో, మన జీవితంలో ఆయన తెచ్చిన మార్పులకు అంత ఎక్కువగా ఆయనను స్తుతించుతాం.

దేవుని శక్తికి వెలుపల పాపుల పరిస్థితిని 2:1–3లోని ఆయన సొంత వర్ణన ద్వారా మనం నేర్చుకుంటాం.

## దేవుని శక్తికి ప్రతిఫలంగా పాపులలో కలిగే మార్పును దేవుడు బయలుపరుస్తాడు

పాపుల పరిస్థితిని చూపించిన తరువాత, ఆ పరిస్థితిని మార్చడానికి దేవుడు ఏమి చేశాడో పౌలు వివరించాడు:

> అయినను దేవుడు కరుణాసంపన్నుడైయుండి, మనము మన అపరాధములచేత చచ్చినవారమైయుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతోకూడ బ్రదికించెను. కృపచేత మీరు రక్షింపబడియున్నారు. క్రీస్తు యేసునందు ఆయన మనకు చేసిన ఉపకారముద్వారా అత్యధికమైన తన కృపామహ దైశ్వర్యమును రాబోవు యుగములలో కనుపరచు నిమిత్తము, క్రీస్తుయేసునందు మనలను ఆయనతో కూడ లేపి, పరలోకమందు ఆయనతోకూడ కూర్చుండబెట్టెను (2:4–7).

"అయితే దేవుడు" అనే మాటల మీద సువార్త ఆధారపడియుంది. మన దుస్థితిని, మన పాపములు, మన పతనాలను, మన తిరుగుబాటును, నశించిన స్థితిని మనకు గుర్తు చేస్తున్నాయి. దుర్భరమైన పూర్వ చరిత్ర యొక్క ఆత్మ సంబంధమైన పతనంలో "కరుణా సంపన్నుడైన" దేవుడు ప్రత్యక్షమై "తన మహా గొప్ప ప్రేమచేత మనలను ప్రేమించాడు."

ఈ క్రియా వాచకములవలన ఆయన ఏమి చేశాడో, అవి వర్ణించే కార్యాలేవో గమనించు:

1. ఆయన "క్రీస్తుతో కూడ మనలను బ్రదికించెను." క్రైస్తవుడు యికను దేవునినుండి ఏ మాత్రము దూరం చేయబడినవాడు కాడు. అతడు యిక మీదట మృతుడై లేడు. ప్రభువైన యేసు, తానే మార్గమును సత్యమును జీవమునైయున్నాడు (యోహాను 14:6). "ఆయనయందు జీవముండెను" (యోహాను 1:4). ప్రభువైన యేసునందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవం పొందుతాడు (యోహాను 3:16).

2. ఆయన "క్రీస్తుతో కూడ మనలను బ్రదికించెను." ఈ లేపబడడం ఒక వ్యక్తి జీవితంలో ఎప్పుడు జరుగుతుంది? పౌలు యిలా వ్రాశాడు:

> క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమై యుందుము (రోమా 6:3-5).

నీవు నశించిన సంగతి నీవు గ్రహించినవాడవై, యేసు నీ పాపములకొరకు మరణించాడన్న సత్యాన్ని విని, ఆయన మాటలయందును, వాగ్దానములయందును నమ్మిక ఉంచి, పాపక్షమాపణ నిమిత్తము నీవు బాప్తిస్మం పొందినప్పుడు, నీవు క్రీస్తుతో కూడ లేపబడినవాడవై ఉంటావు. నీవు యికను ఏ మాత్రము నీ పాపములలో చచ్చినవాడవు కావు. క్రీస్తునందు నీవు సజీవుడవైయున్నావు.

3. "తనతో కూడ ఆయన మనలను కూర్చుండబెట్టుకొని యున్నాడు." మనం క్రీస్తుతో కూడ పరలోకమందు కూర్చుని ఉన్నాం. అంటే మనం నూతన పరిసరంలో ప్రవేశించాం అన్నమాట. దేవునికి దూరమైన లోకము యికను మన యిల్లు కాదు. మనము నూతన పరిసరాల్లో నివసిస్తున్నాం. నూతన పరిసరంలో నివసించునట్లు దేవుడు మనలను సృజించాడు. దీన్ని సాధ్యం చేయడానికి ప్రభువైన యేసు ఈ లోకానికి అవతరించారు. మన నూతన నివాసాన్ని లేక పరిసరాన్ని "దేవుని రాజ్యమని" మనం తరచుగా పిలుస్తాం:

> "నా రాజ్యము ఈ లోకసంబంధమైనది కాదు" (యోహాను 18:36).
>
> "మీకు రాజ్యము అనుగ్రహించుటకు మీ తండ్రికి ఇష్టమైయున్నది" (లూకా 12:32).
>
> "నా తండ్రి నాకు రాజ్యమును నియమించినట్టుగా నా రాజ్యములో నా బల్లయొద్ద అన్నపానములు పుచ్చుకొని, ... నేనును మీకు రాజ్యమును నియమించుచున్నాను" (లూకా 22:29, 30).
>
> "-ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడు ..." (యోహాను 3:3).

క్రైస్తవులు క్రీస్తుతో కూడ పరలోక సంబంధమైన స్థలములలో కూర్చున్నారు.

దేవుడు "ఏమి" చేశాడో పౌలు వినియోగించిన క్రియా వాచకాలు దానిని బయలు పరచడానికి కోరుకోబడ్డాయి. "దేవుడు మనలను క్రీస్తుతో కూడ బ్రదికించాడు లేక జీవింపజేశాడు." "మనలను క్రీస్తుతో కూడ లేపి," "క్రీస్తుతో కూడ మనలను కూర్చుండ బెట్టాడు." దేవుడు దీనినంతటిని ఎందుకు చేశాడో పౌలు చెప్పబూనాడు. దేవునినుండి శాశ్వతంగా కొట్టివేయబడ పాత్రులమై ఉండగా, ఆయన మనలను ఎందుకు జీవింప జేశాడు?

దీనికి జవాబు మన రక్షణను దాటి, మన స్వాతంత్ర్యాన్ని దాటి, మనలను జీవింపజేయడాన్ని దాటి, దేవునితో మన సహవాసాన్ని దాటి – దీనినంతటిని అధిగమించి పోతుంది. పౌలు యిలా చెప్పాడు: "క్రీస్తుయేసునందు ఆయన మనకు చేసిన ఉపకారము ద్వారా అత్యధికమైన తన కృపా మహదైశ్వర్యమును రాబోవు యుగములలో కనుపరచు నిమిత్తము …" (2:6).

ఈ వచనం ఏమి స్థిరపరచుతుందో గ్రహించడానికి ప్రయత్నించు. క్రీస్తు మనలను మరణంలోనుండి జీవంలోనికి తెచ్చింది – చచ్చినవారిని బ్రతికించింది – తన కృపామహదైశ్వర్యమెంత విస్తారమైనదో విశ్వమంతటికి కనుపరచడానికట. అది యెరూషలేములోని ఆది క్రైస్తవులతో ఆరంభమై, అంతియొకయ, ఎఫెసు, కొరింథు, రోములో ఉన్నవారియందును కొనసాగింది. రెండవ శతాబ్దం ఆ మీదటనున్న క్రైస్తవులను కూడా అది సమీపించింది, క్రీస్తు నామమును స్మరించువారికందరికి ప్రాకింది. శతాబ్దాలు గడిచేకొలది, సృష్టి యావత్తుకు తన ప్రేమను, కృపను దేవుడు ప్రదర్శించుకుంటూ వస్తున్నాడు. నీవు క్రీస్తుకు చెందినవాడవైనట్టయితే, దేవుని కృపామహదైశ్వర్యానికి యివ్వబడే మహా గొప్ప సాక్ష్యంలో భాగమైయుంటావ్.

క్రీస్తునందు మనలను జీవింపజేయడంలో ఆయన జరిగించిన దానికంతటికి, నిత్య యుగాలు వచ్చినప్పుడు, మనమింకను ఆశ్చర్యపోతూ, దేవుని మహిమపరచుతూ ఉంటాం. దేవునికి యుగ యుగములు చెల్లింపబడే ఆ స్తుతిలో దూత గణాలు కూడా నిజంగా జతకూడతారు.

## ముగింపు

మూడు ప్రశ్నలతో దీన్ని ముగించుదాం. నీకు నీవే వాటికి జవాబులు చెప్పుకోవచ్చు. నీ జవాబును బట్టి నీ జీవితంలో ఏదైనా మార్పు చేసికోవలసి వస్తే, వెంటనే చేసికో.

ఆత్మ సంబంధంగా నీవు బ్రతికియున్నావా లేక చచ్చే ఉన్నావా? మరణంలోనుండి జీవంలోనికి తెచ్చినందుకు, దేవునికి కృతజ్ఞత కలిగిన ఒకనిలా నీవు నీ జీవితాన్ని నడిపించుకొంటున్నావా? తేటైన మార్పును దేవుడు నీ జీవితంలో కలిగించినట్టు యితరులు నీ జీవితాన్ని చూడగలరా?

ఈ ప్రశ్నలకు నీవు ఎలాటి జవాబులిస్తావు? నీవు యింకా ఏ మార్పు చేసికోవలసి యుంది? నీ జీవితంలో మార్పు కలిగించడానికి దేవుడు శక్తిమంతుడైయున్నాడు. ఆయనను ఆ పని చేయనిమ్ము.

సూచనలు

[1]John MacArthur, Jr., *Ephesians*, The MacArthur New Testament Commentary (Chicago, Ill.: Moody Press, 1986), 54.

## సమాధానం

లేఖనాల్లో మనం కనుగొనే సమాధానం అల్లరి, కలత, తుఫాను ఎదుట నెమ్మది, శాంతి అనే భావంతో క్షేమమైయుంది. వర్షము గాలి దానిచుట్టు ఘీంకారం చేస్తుండగా, రాతి సందులోని గూటిలో నిశ్చింతగా తలదాచుకున్న పక్షిని పోలినదైయుంది. ఈలాటి సమాధానాన్నే పౌలు ఎఫెసీ. 2లో ముమ్మారు సూచించాడు. మన సమాధానానికి నిత్యమైన మూలము ప్రభువైన యేసుక్రీస్తు గాక వేరెవ్వరూ లేరు. "ఆయన మన సమాధానమైయుండి, ..." (ఎఫెసీ. 2:14).

క్రీస్తు చేసే ఆచరణ సంబంధమైన సమాధానం ఆయన సంఘమందు వ్యక్తపరచ బడింది. శతాబ్దాల తరబడి యూదులు అన్యజనులు ఒకరినొకరు ద్వేషించుకున్నారు. పిల్లలు స్వీట్స్‌ను దాచిపెట్టుకున్నట్టుగా యూదులు ఆత్మ సంబంధమైన ఆధిక్యతలను సమకూర్చుకొని, అన్యజనులను "కుక్కలు" అన్నట్టుగా చూచారు. అలాగే, గర్విష్టులైన యూదులను అన్యజనులు ద్వేషించారు. మానవులుగా సమాధానపరచబడలేని జాతులను సమాధానకర్తయగు అధిపతి సమాధానపరచాడు. "వారిద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృజించి," అలా సంధి చేయాలనేది ఆయన ఉద్దేశమైయుంది (ఎఫెసీ. 2:15).

ఆయన శీలము సమాధానంచే గుర్తింపబడడం, ఆయన పని సమాధానానికి మూలమై ఉండడం మాత్రమే గాక, క్రీస్తు సమాధాన సందేశాన్ని కూడా కొనివచ్చాడు. ఆయన జన్మించినప్పుడు దూతలు యిలా పాడాయి: "... ఆయనకు యిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగును గాక" (లూకా 2:14). ఆయన మరణ కాలం ఆసన్నమైనప్పుడు, "శాంతి (సమాధానాన్ని) మీ కనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతి (సమాధానము)నే మీ కనుగ్రహించుచున్నాను ..." (యోహాను 14:27).

మన రక్షణకు మూలము నిత్య శాంతి ప్రారంభమైనందున, సమాధానపరచుకోవాలని సంఘం బోధించబడింది. "ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగి" యుండుడని పౌలు ఎఫెసీయులను కోరాడు (ఎఫెసీ. 4:3). క్రైస్తవులు సమాధానపరచు ప్రజలైయుండాలి. "irenic" అనే ఆంగ్ల పదం *eirene* ("సమాధానం") అనే గ్రీకు పదాన్ని చక్కగా ప్రతిబింబింపజేస్తుంది. క్రైస్తవులు irenic, శాంతిగల ప్రజలైయుండి సమాధానంగా ఉంటూ, సమస్త బాంధవ్యాలలో సమాధానాన్ని ఉత్పత్తి చేసే గురి గలవారై ఉండాలి.

*Living Words in Ephesians*నుండి సేకరించబడింది
Wayne Detzler